క్లుప్తంగా

రజక సంఘం కమిటీ ఎన్నిక


చిన్న నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివా రం రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేరాల చిన్న నర్సింహ, గౌరవ అధ్యక్షుడిగా చేరాల లింగయ్య, గౌరవ సలహాదారులుగా ఇబ్రహీంపట్నం రమేశ్, చేరాల బుచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా సైదుగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చేరాల లింగస్వామి, సహాయ కార్యదర్శిగా రామచర్ల సందయ్య, కోశాధికారిగా గోరుకంటి బాలయ్య, కా ర్యవర్గ సభ్యులుగా మల్లయ్య, చేరాల అశోక్, న ల్లగంటి చిన్న మల్లయ్య, చేరాల నవీన్, నల్లగంటి ప్రకాశ్, శేకట్, పాండు, గోరుకంటి నవీన్ ఎన్నికయ్యారు.

పద్మశాలీ సంఘం కమిటీ..

రామన్నపేట : మండలంలోని వెల్లంకి శ్రీ భావనారుషి పద్మశాలీసంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా కొంగరి నిరంజన్, అధ్యక్షునిగా పున్న రమేష్, ఉపాధ్యక్షులుగా గంజి దశరథ, అంకం పాండు, ప్రధానకార్యదర్శిగా రావీటి సతీష్, సహాయ కార్యదర్శులుగా వనం వెంకటేశం, రుద్ర సురేష్ కోశాధికారిగా దూలం గోపాలు, సాంస్కృతిక కార్యదర్శిగా మిర్యాల రాఘవేందర్ కార్యవర్గసభ్యులుగా చిందం ఉమాకాంతం, వనం స్వామి, ముశం సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వనం సత్తయ్య, గంజి రంగయ్య, పున్న వెంకటేశం తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా గురు పూజోత్సవం

చౌటుప్పల్ : ఆషాఢ పౌర్ణమి, వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆదివారం సాయంత్రం గురుపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మల్లికార్జున హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో పలువురు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో వక్తలు బడుగు శ్రీరాములు, కమటం రమేష్, కేతరాజు మహేష్, ఏలె సుభాష్, కేసాని సాయిబాబు, రావర్తి నిఖిల్, మాతంగి వేణు, నార్సింగ్ కిషోర్, చంద్రశేఖర్, విఘ్నేష్, గంజి వెంకటేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం పరిశీలన


కళాశాల మైదానాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు. మైదానంలో పేరుకుపోయిన చెత్త చెదారంతో పాటు గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. మైదానానికి వచ్చే వాకర్స్‌తో పాటు క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల గంగాధర్,వెలుగు సురేందర్, నాగారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆదివారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చెరుకు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు బిట్ల రవి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షుడు పోతగల్ల నర్సింహ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, బండిరాల సుశీల, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

బడుగు సైదులుకు సన్మానం


బడుగు సైదులును సన్మానిస్తున్న యువజన సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట బీసీ గురుకులాల కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం పట్టణ కేంద్రానికి వచ్చిన ఆయనను స్థానిక భవానీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు ఓరుగంటి రాజేందర్ యూత్ అధ్యక్షుడు మహేందర్, వర్కాల రవి, గుంజు రాజు, శ్రీశైలం, వెంకటేశం ఉన్నారు.

హైమాస్ట్ లైట్ ఏర్పాటు

భువనగిరి రూరల్ : దలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నూతన హైమాస్ట్ లైట్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్‌కు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామానికి చెందిన చామకూర వెంకన్న ఇటీవల మృతిచెందాడు. ఆదివారం నక్కీర్త కనకరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయంగా అందజేశారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

- నెర్రెలు బారిన గోడలు.. విరిగిన కిటికీలు, తలుపులు
- స్లాబు పెచ్చులూడి పడుతున్న వైనం
- నూతన భవనం నిర్మించి, వసతులు కల్పించాలని వేడుకోలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన పశు వైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొంది. భవనం స్లాబు పూర్తిగా దెబ్బతినడంతో పెచ్చులు ఊడిపడుతుంది. వర్షాలకు భవనమంతా కురుస్తుడడంతో భవనం ఏ క్షణాన కూలిపోతుందో తెలియక పరిస్థితి నెలకొంది. గోడలు నెర్రెలు బారగా.. కిటికీలు, తలుపులు విరిగిపోయాయి. ఎలుకలు,పంది కొక్కులు తిరుగుతు వైద్యశాలలో నిల్వ చేసిన మందులు, ఇతర సామగ్రిని పాడు చేస్తున్నాయి. గతంలో పశువైద్యశాల వెనుకవైపు మర్రి, వేప చెట్లు పెరిగడంతో గోడ కూలిపోయింది. అయినా తాత్కలిక మరమ్మతులు చేసి వదిలేశారు.

ఇరుకు గదులతో ఇబ్బందులు

వైద్యశాలను ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. దీంతో సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన రైతులు నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. అరకొర గదులతో ఇబ్బందికరంగా ఉందని.. చిన్నపాటి వర్షానికే పైకప్పు ఊడుతుండడం, గదుల్లోకి వర్షపునీరు వస్తుందని పాలకులు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న పశు వైద్యశాల

నూతన భవనం నిర్మించాలి



మండల కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పశు వైద్య కేంద్రానికి వచ్చే రైతులు, విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. భవన పరిస్థితిని అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నాం.

– దాసరి జంగా రెడ్డి, హాజీపూర్

భయంగా విధులు నిర్వహిస్తున్నాం



పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. నిత్యం స్లాబ్ పెచ్చులూడి పడుతుంది. నెర్రెలు బారిన గోడలు,ఇరిగిన కిటికిలు తలుపులతో ఇబ్బందులు పడుతున్నాం. మందులు నిల్వ చేయలన్నా చేయలేని పరిస్థితి నెలకొంది. భవనం ఏ క్షణాన కూలుతుంతో తెలియక భయం భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోంది.

– సునీత, పశు వైద్యాధికారిణి

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఉద్యోగులు

రామన్నపేట: గ్రామాభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని నీర్నెముల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగుల సోమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం నీర్నెములలో ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకున్నారు. తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సుజాతరవి, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్‌లను సన్మానించారు. అధ్యక్షుడిగా గంగుల సోమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చల్ల ఆనంద్, ప్రధానకార్యదర్శిగా నోముల యాదగిరి, కోశాధికారిగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా నాగటి స్వామి, గౌరవ సలహాదారులుగా తిరుగుడు మల్లికార్జున్, నర్సింహ, దొడ్డి స్వామి, సోములు, సభ్యులుగా ఎం.నవనీత, రమాశంకర్, భిక్షం, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, శోభను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ


రైతు బజార్‌లో మహిళలకు బోనం ఎత్తుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని కుమ్మరివాడలోని పోషమ్మ తల్లి, రైతు బజార్‌లోని మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అలంకరించిన బోనాలు, శివసత్తుల ఊరేగింపుతో ఆయా గ్రామ దేవతల ఆలయాలకు చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్‌కుమార్, జహంగీర్, సోమయ్య, యాట నాగరాజు, సత్యనారాయణ, భిక్షపతి, కిష్టయ్య పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి


రామన్నపేట : రామన్నపేట - కక్కిరేణి రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

రామన్నపేట : ధ్వంసమైన రామన్నపేట–కక్కిరేణి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. సీపీఎం చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇస్కిళ్ల గ్రామ శివారులో ధ్వంసమైన అర్ అండ్ బీ రోడ్డును పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ గన్నెబోయిన విజయభాస్కర్, మేడబోయిన శ్రీనివాస్, వలమల్ల నర్సింహ, చంద్రమౌళి పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణం ఆపాలి..

మండలంలోని వెల్లంకి గ్రామంలో జనావాసాల మధ్య నిర్మిస్తున్న సెల్‌టవర్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని సీపీఎం జిల్లాకమిటీ సభ్యుడు వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో సీపీఎం నాయకులు పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, గ్రామశాఖ కార్యదర్శి ఆనవగంటి నగేష్, కరెకంటి మల్లయ్య, కన్నెబోయిన రాజలింగం, బుట్టి యాదయ్య, తాటిపాముల నరేష్, నవీన్, ఆవనగంటి భిక్షం, బండ్ల పవన్‌కల్యాణ్, పూస్కూరి శ్రీను పాల్గొన్నారు.

చిన్నేరు వాగు బ్రిడ్జిని పూర్తి చేయాలి

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం, సిరివేణికుంట గ్రామాల మధ్య గల చిన్నేరువాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. ఆదివారం సీపీఎం పోరుబాటలో భాగంగా సిరివేణికుంట చిన్నేరు వాగును సందర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు ఏదునూరి మల్లేశం, మండల కమిటి సభ్యులు ఎల్లంల వెంకటేశం, జిట్ట అంజిరెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి, భూపాల్‌రెడ్డి, కొల్లూరి సిద్దిరాజు, మామిడి లచ్చిరెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ అనిత వెంకటేశం, కొండాపురం వీరస్వామి, ముగులు మధు, ములుగు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి రూరల్ : చిన్నేరు వాగులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు


చౌటుప్పల్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2001–02 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు శారద, దేవరకొండ అశోక్, మహ్మద్ అలీషరీఫ్, ఏలే ఉమాశంకర్, దేవరకొండ దయాకర్, బానాల పూర్ణిమాచారి, దోర్నాల శ్రీనివాస్‌లకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భోగ భానుప్రకాశ్, చెరిపల్లి గణేశ్, మహేశ్, నవీన్‌కుమార్, రమేశ్, రాజు, కోట మదన్‌మోహన్ రెడ్డి, భాస్కర్, ఉమా, మయూరి, మైత్రి, రాణి, ప్రేమలత, కృష్ణవేణి, లావణ్య, కల్పన, స్వాతి, కోట విజయ, భానుశ్రీ, సంతోష, సుకన్య, రజిత, అనురాధ, బాలమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1981–82 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అంజయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, పంతంగి శ్రీనాథరావు, కందగట్ల విఠల్, పోలోజు గోవిందచారి, లింగాల బాలరాజు, కాసోజు నర్సింహ్మాచారి, నాంపల్లి అంజయ్య, జొర్రీగల రామాంజనేయులు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, సూర రఘురాములు, ముటుకుల్లోజు సదానందచారి, శేరి భగవంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, జగదీష్, నాగబూషణం, ఎంవి.చారి, వెంకటేశ్వరాచారి పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 పదో తరగతి బ్యాచ్‌కు పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకాంత, నారాయణమ్మ, రఘునాథం, నవనీత, సంధ్యారాణి, నిర్మల, శోభ, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో..

మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన 1994–95 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, వి.ప్రభాకరశర్మ, కె. జానయ్య, యాదగిరిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గంజి భాస్కర్, నాగులంచె నాగేశ్వర్‌రావు, మురళి, మల్లేశం, మధు, నర్సింహ, కల్లూరి కర్ణాకర్‌రెడ్డి, శ్రీశైలం, జగదీష్, ఉపేందర్, పద్మారెడ్డి, సతీష్, సుదర్శన్, బాల్‌రెడ్డి, హరిక్రిష్ణ, సంగప్ప, స్వామి, మల్లేశం, సునంద, ఉమ, సుమ, మాధవి, రాజ్యలక్ష్మీ, ఝాన్సీ, అలివేలు పాల్గొన్నారు.


రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


సమ్మేళనంలో వెల్లంకి జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

బ్రిడ్జి నిర్మించాలని వినతి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని పెద్దవాగుపైనూ తన బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్, కు మా ర్, రాజయ్య, సుదర్శన్, బాబు, శ్రీకాంత్, ఇక్కిరి కుమార్, నర్సింహులు, స్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని అరికట్టాలి

మునుగోడు: గంజాయి, కొకేన్‌లని పూర్తిగా అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎండీ జానీ, దుబ్బ వెంకన్న, రేవెల్లి అంజయ్య, పాలకూరి యాదయ్య, దుబ్బ సైదులు, పాలకూరి యాదయ్య, దుబ్బ సైదులు. మునుగోటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. ముందస్తు అరెస్టులు

భూదాన్‌పోచంపల్లి : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో పోలీసులు మండలానికి చెందిన బీజేవైఎం నాయకులను ముందుస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పూచికత్తుపై వదిలిపెట్టారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉపునూతుల జగదీష్, పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కొత్త నవీన్, ప్రధాన కార్యదర్శి చిలువేరు నరేందర్ పాల్గొన్నారు.

గుండాల : సీఎం రేవంత్‌రెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్ పర్యటన ఉన్న నేపథ్యంలో మండలానికి చెందిన పలువురు బీజేవైఎం నాయకులు ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సింగారం రాజు ఉన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ గడ్డమీది మహోదయ్, బీఆర్ఎస్‌వీ యూత్ నాయకులు కారుపోతుల సాయి, జటంగి రాజు తదితరులు ఉన్నారు.

వలిగొండ : సీఎం రేవంత్ రెడ్డి అబ్దులాపూర్ మెట్టు పర్యటన ఉన్న నేపథ్యంలో మండలానికి చెందిన పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులను ఆదివారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ , దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్,మందాడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ కుమార్,మైసోల్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యట ఉన్న నేపథ్యంలో మండలానికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామిక నిరసనలు సైతం తెలుపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణచివేతకు పాల్పడుతున్నారని విమర్శించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బీస కృష్ణంరాజుగౌడ్, జివిలికపల్లి వెంకటేష్, బీజేవైఎం నాయకులు భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ యూత్, విద్యార్థి విభాగం నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్ యూత్, విద్యార్థి విభాగం నాయకులు ఉన్నారు.


వలిగొండ : అరెస్టయిన బీజేవైఎం నాయకులు


రామన్నపేట : పోలీసుల అదుపులో ఉన్న బీజేవైఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మేట్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో మండలానికి చెందిన బీఆర్ఎస్‌వీ, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం మీదున్న శ్రద్ధ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మీద లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ పర్యటించాలన్న ముందస్తుగా అరెస్టులు చేసి పర్యటించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు సుంచు నాగరాజు, సూర్య, బండారి సాయి పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్‌వీ, బీజేవైఎం నాయకులు


భువనగిరి క్రైమ్ : అరెస్టయిన బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు

రామన్నపేట : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం పోరాడుతుందని తెలిపారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, మండల అధ్యక్షుడు జంగిలి కోటి, రావుల నవీన్ ఉన్నారు.

భువనగిరి క్రైమ్ : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో పట్టణానికి చెందిన పలువురు బీజేవైఎం, ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, ఏబీవీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, రత్నపురం ప్రవీణ్, నల్లవెల్లి శివ, దిడ్డికాడి మహేష్, తాడూరి రాకేష్ ఉన్నారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో అరెస్టయినవారిలో జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, దూసరి శ్రీకాంత్ గౌడ్, గజ్జి నరేష్, ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.


రాజాపేట : యూత్ నాయకుడిని అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు



మోటకొండూర్ : అరెస్టయిన నాయకులు


భూదాన్‌పోచంపల్లి: పోలీసుల అదుపులో బీజేవైఎం నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే సామేల్ జన్మదిన వేడుకలు


మోత్కూరు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా గాంధీనగర్ కాలనీకి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తుడు సుంకిశాల నర్సయ్యకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రూ.5 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయడు పైళ్ల సోమిరెడ్డి, కంచర్ల యాదగిరిరెడ్డి, గుర్రం లక్ష్మినర్సింహా రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నాయకులు ఆనందమ్మ, అన్నెపు పద్మ, కారుపోతుల వెంకన్న, ఎండీ సమీర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మోత్కూరు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 28 మంది రక్త దానం చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, చేడె చంద్రయ్య, బాలెంల సైదులు, లింగాల నర్సిరెడ్డి, ఎస్.కె.జహంగీర్, తరాల శ్రీశైలం, చిత్తలూరు సోమన్న, మధు పాల్గొన్నారు.


అడ్డగూడూరు : కేక్ కట్ చేస్తున్న నాయకులు

మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోవాలి


యాదగిరిగుట్ట :పీరు ఎత్తుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మొహరం పండుగను పురస్కరించుకుని ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని కొత్త గుండ్లపల్లి, బీసీ కాలనీల్లో మసీదుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆల్వా (అగ్ని గుండం) చుట్టు ఆటలాడుతూ, అలాయ్ బలాయ్ తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మొహర్రం సందడి ప్రారంభమైంది. పీర్లను రంగు రంగుల పుష్పాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

వర్షాలు కురువాలని పూజలు


రామన్నపేట : కప్పకాముడు ఆడుతున్న మహిళలు

రామన్నపేట : వర్షాలు కురువాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాడికి కప్పను కట్టి ఊరేగించారు. మహిళలు నీళ్లు ఆరబోశారు. స్థానిక సుభాష్ సెంటర్ వద్ద వరుణదేవుడిని పూజిస్తూ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కందుల హన్మంత్, పెద్దబోయిన శంకరయ్య, ఆరె రాములు, బండ శ్రీశైలం, గాదె రాములు, వెంకట్‌రెడ్డి, గోర్ల అండాలు, నకిరేకంటి సుగుణమ్మ, దేవేంద్రమ్మ, గాదె పద్మ, బొడ్డు మణెమ్మ, గాదె లక్ష్మమ్మ, గోర్ల గీత, మేడి రాములమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం గ్రామంలో వర్షాలు కురవాలని ఆదివారం కప్పతల్లి ఆట కార్యక్రమాన్ని నిర్వహించారు.